# తెలంగాణా స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ : : హైదరాబాద్

## స్టాఫ్ నర్స్ ఇన్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫామిలీ వెల్ఫేర్ అండ్ తెలంగాణా వైద్య విధాన పరిషత్

## (హెల్త్, మెడికల్ అండ్ ఫామిలి వెల్ ఫేర్ డిపార్ట్మెంట్),

## నోటిఫికేషన్ నం.57/2017

## (జనరల్ రిక్రూట్ మెంట్)

## ప్రకటన

స్టాఫ్ నర్స్ పోస్ట్ కు సర్టిఫికెట్ ధ్రువీకరణ కు హాజరైన/ షార్ట్ లిస్ట్ అయిన అభ్యర్థులు వెబ్ ఆప్షన్ లను సరిగ్గా ఉపయోగించుకోలేని కారణంగా, అభ్యర్థుల నుండి వచ్చిన వినతి పత్రాలను పరిశీలించి , అభ్యర్థులకు వారి వెబ్ ఆప్షన్ లను సవరించుకోవడానికి 6 మరియు 7 మార్చి 2021 తారీఖులలో అనుమతి ఇవ్వాలని కమిషన్ నిర్ణయించింది.

జోన్ మరియు డిపార్ట్మెంట్ ప్రాధాన్యతల ఎంపిక విషయం లో అభ్యర్థులు చాలా జాగ్రత్తగా వ్యవహరించవలసి ఉంటుంది. ఒకవేళ అభ్యర్థులు అతి తక్కువ ప్రాధాన్యతలు అనగా ఒకటి లేదా రెండు ఆప్షన్స్ మాత్రమే ఇవ్వడం వల్ల పోస్టులు ఖాళీలు ఉన్నప్పటికీ తమ ఎంపికను కోల్పోవచ్చును. కావున అభ్యర్థులు జోను( Z-V & Z-VI) మరియు డిపార్ట్మెంటు (DPH & FW AND TVVP) వారీగా ఎంపిక విషయం లో పోస్టులను దృష్టి లో ఉంచుకుని ప్రాధాన్యతలు ఇవ్వగలరు. వెబ్ ఆప్షన్స్ సవరించుకోడానికి ఇది చివరి అవకాశము. కావున అభ్యర్థులు జాగ్రత్తగా వ్యవహరించగలరు. ఎట్టిపరిస్థితులలోను ఇప్పుడు ఎంపిక చేసుకున్న జోన్ మరియు డిపార్ట్మెంట్ ఆప్షన్స్ (ప్రాధాన్యతలు) లను మరొకసారి సవరించుకోవటానికి అవకాశము ఇవ్వబడదు.

ఈ విషయం లో అభ్యర్థులు ఈ క్రింది సూచనలను పాటించగలరు.

1) అభ్యర్థులు ఈ EDIT Option ను ఖచ్చితంగా ఒకసారి మాత్రమే ఉపయోగించుకోగలుగుతారు. కావున వెబ్ ఆప్షన్స్ ఎంపికచేసుకొనేటప్పుడు చాలా జాగ్రత్తగా నింపగలరు. ఇవి Selection కొరకు తుది ప్రాధాన్యతలుగా తీసుకోబడతాయి.
2) అభ్యర్థులు కమీషన్ website login అయిన తరువాత EDIT option ను ఎంపిక చేసుకొనినట్లయితే వారు తమ పూర్వ ఎంపికలను(Post Preferences) కోల్పోతారు. కావున మరల అన్ని వెబ్ ఆప్షన్స్ ను తమ ఇష్టానుసారంగా జాగ్రత్తగా ఎంపిక చేసుకోగలరు.
3) అభ్యర్థులు జోను( Z-V & Z-VI) మరియు డిపార్ట్మెంటు (DPH & FW AND TVVP) వారీగా తమ ఎంపికలను అనగా 4 ఆప్షన్స్ ను ఎంపిక చేసుకొనగలరు.
4) అభ్యర్థులు ఎంపిక చేసిన తమ వెబ్ ఆప్షన్ కాపీ ని తదుపరి అవసరాల నిమిత్తంDownload చేసుకొనగలరు.
5) అభ్యర్థులు తమ పాత వెబ్ ఆప్షన్స్ ను సవరించుకోవాలని అనుకున్నప్పుడు మాత్రమే Edit Option ను ఉపయోగించుకోవాలి. ఇది ఒకేసారి మాత్రమే ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది.

అభ్యర్థులు ఈ అవకాశాన్ని March 6 మరియు 7 తారీఖులలో మాత్రమే వినియోగించుకోగలరు.

***గమనిక***: ఇంతకు ముందు సరిగ్గా(correct గా) వెబ్ ఆప్షన్ లు ఇచ్చినవారు మరొకసారి ఇవ్వవలసిన అవసరం లేదు. జోన్ల వారీగా మరియు డిపార్ట్మెంట్ ల వారీగా పోస్ట్ ల break-up Website లో ఉంచడం జరిగింది. కావున అభ్యర్థులు వాటిని సరిగ్గా పరిగణలోకి తీసుకొని వెబ్ ఆప్షన్ లు (Post Preferences) ఇచ్చుకోగలరు.

సం/-

ప్రధాన కార్యదర్శి